కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదు

- సింగరేణి కార్మికులకు నికర లాభాల్లో 35శాతం చెల్లించాలి
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 25: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు లేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించిన సింగరేణి కార్మికులకు సంస్థ నికర లాభం నుంచి 33శాతం చెల్లించాలని డిమాండ్ చేసిన కేటీఆర్‌పై మక్కాన్‌సింగ్ వ్యాఖ్యలు సరికాదన్నారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి, నైతిక హక్కు మక్కాన్‌సింగ్‌కు లేదన్నారు. తట్టాబెమ్మస్‌తోని కార్మికుని డ్రెస్ వేసుకొని అసెంబ్లీకి వెళ్లిన మక్కాన్‌సింగ్‌కు కార్మికుల సంక్షేమ కోసం పట్టింపు లేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన సింగరేణికి సర్జయుగమని, సంక్షేమంతో పాటు సింగరేణిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించి, 19వేల మంది కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. సంస్థకు వచ్చిన లాభాలను చెల్లించకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తుందన్నారు. టీబీజీకేఎస్ నాయకులపై కేసులు పెడుతన్నారని, ఎన్ని కేసులు పెట్టినా బెదిరేది లేదన్నారు. ఇక్కడ కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, ఐత శివకుమార్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలిదేవి, గాధం విజయం, నాయకులు మురళీధర్‌రావు, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, చల్లగురుల మొగిళి, బొడ్డుపల్లి శ్రీనివాస్, అడప శ్రీనివాస్, జాహిద్‌పాషా, పీచర శ్రీనివాస్, ఇంజపురి నవీన్, కోల సంతోష్ గౌడ్, రాజేశం, యాసర్ల తిమోతి, కౌటం బాబు, జడ్సన్, జిట్టవేని ప్రశాంత్‌కుమార్, సందెల మల్లయ్య, ధర్మాజీ కృష్ణ, ముద్దసాని సంధ్యారెడ్డి, సట్టు శ్రీనివాస్, శ్రావణ్, చింటూ, రాములు, స్వప్న, వెంకటేశ్, ఓదెలు, లక్ష్మీ, రమాదేవి ఉన్నారు.

బెదిరింపులకు భయపడేది లేదు

బెదిరింపులకు భయపడేది లేదని, కార్మికుల పక్షాన పోరాటం విరమించేది లేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి స్పష్టం చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల శ్రమతో సాధించిన లాభాలను న్యాయంగా పంపిణీ చేయాలని కోరడమే ప్రభుత్వం దృష్టిలో నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయమైన వాటా దక్కాలని పోరాడుతున్న టీబీజీకేఎస్ నాయకుల అంతు చూస్తామని బెదిరింపులకు దిగడం తగదన్నారు. నల్ల నేలకు తిరుగుబాటు గుణం ఉన్నదన్నారు. బెదిరింపులకు టీబీజీకేఎస్ భయపడదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నికర లాభాలపై 33శాతం వాటాగా రూ. 1,551కోట్లను కార్మికులకు పంచాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత దూషణకు దిగడం ఐఎన్‌టీయూసీ ఆధిపత్య ధోరణికి నిదర్శనమని టీబీజీకేఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి విమర్శించారు. ఇక్కడ టీబీజీకేఎస్ నాయకులు చల్ల రవీందర్‌రెడ్డి, పోలాడి శ్రీనివాసరావు, వాసర్ల జోసఫ్, నూతి రాజ్‌కుమార్, పులిపాక శంకర్, మహిపతిరావు గోపి ఉన్నారు.

టీబీజీకేఎస్ రాజీలేని పోరాటంతో లాభాల వాటా

గోదావరిఖని, సెప్టెంబర్ 25: లాభాల వాటా చేల్లింపుపై టీబీజీకేఎస్ రాజీలేని పోరాట ఫలితంగానే నేడు కార్మికుల లాభాల వాటా ప్రకటన వచ్చిందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. బుధవారం ఓసీపీ 5లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. లాభాల వాటా చెల్లింపులో యాజమాన్యం ఆరు నెలల తీవ్ర జాప్యం చేయడం, జాతీయ సంఘాలు మౌనం వహించిన స్థితిలో టీబీజీకేఎస్ రాజీలేని పోరాటం చేసిందన్నారు. ఇక్కడ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవీందర్, వడ్డపల్లి శంకర్, పోలాడి శ్రీనివాసరావు, వాసర్ల జోసఫ్, రోడ్డ సంపత్, ప్రవీణ్, సత్యనారాయణ, శంకర్, గోపి, నూతి రాజ్‌కుమార్, కొయ్యడ రమేశ్, వెంకట్‌రెడ్డి, కరాటే రాములు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

పండిత్ దీన్ దయాళ్ జయంతి

కోల్‌సిటీ, సెప్టెంబర్ 25: గోదావరిఖనిలోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పండిత్ దీన్ దయాళ్ 108వ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక 42, 125వ డివిజన్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు నితిన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేరుగు హన్మంత్ గౌడ్ దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోడూరి రమేశ్, నితిన్, అందె రాజ్‌కుమార్, గంధం అజయ్, శివతరణ్, లక్ష్మీకాంత్, హేమంత్ పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల వాటా చెల్లించాలి

యైటింక్లయిన్ : వినతిపత్రం అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు
జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 25 : కార్మికుల కష్టార్జిత సొమ్ము వాస్తవా లాభాలు ప్రకటించి అందులో నుంచి 33శాతం వాటా చెల్లించాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 జీఎం కార్యాలయం ఎదటు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం డీజీఎం(ప) అనిల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ప్రభాకర్ రెడ్డి, ముస్కుల అనిల్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, బేతి చంద్రయ్య పాల్గొన్నారు.

రామగిరి, సెప్టెంబర్ 25: టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఆర్జీ-3,ఏపీఏ జీఎం సుధాకర్ రావు, కే.వెంకటేశ్వర్లుకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం సాబయ్య మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు కుమ్మక్కై సింగరేణి కార్మికులను మోసం చేశాయని పేర్కొన్నారు. వాస్తవ లాభాల నుంచి 33 శాతం వాటా ప్రకటించకుండా దగా చేశాయన్నారు. కార్మికులకు రూ.4701 కోట్ల నుంచి 33 శాతం వాటా చెల్లించాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నాయకులు కుమార్ యాదవ్, కాపురబోయిన భాస్కర్, పింగిళి సంపత్ రెడ్డి, కేశవ రావు, ఇసంపల్లి రమేష్, పాశం శ్రీనివాస్, వీవీ గౌడ్, శ్రీకాంతారావు, అల్లం తిరుపతి, దాసరి మల్లేష్, గిటుకు శ్రీనివాస్, సందీప్, శ్రీనివాస్, సురేష్,అశోక్, సత్యనారాయణ, తిరుపతి, సందీప్, చంద్రశేఖర్, ప్రదీప్, వెంకటేశ్, మహేశ్, గట్టు శ్రీనివాస్, సత్యనారాయణ, దుర్గా ప్రసాద్, సంతోష్, రమేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 25: ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల వరి, పత్తి పంటలను చీడపీడలు ఆశిస్తున్నాయని, వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ పంటలు కాపాడుకోవాలని ఏవో కే అలివేణి అన్నారు. రాఘవాపూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, నిట్టూరు తదితర గ్రామాల్లో సంబంధిత క్లస్టర్ ఏఈవోలతో కలిసి వరిపొలాలను పరిశీలించారు. ఆమె వెంట ఏఈవోలు సువర్చల, శిరీష ఉన్నారు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్25: పెగడపల్లి లో తెగుళ్లు సోకిన వరి పంటలను ఏవో నాగార్జున పరిశీలించారు. వరి పంటలో ఎండాకు తెగులు ఆశించినట్లు గుర్తించారు. నివారణకు తీసుకవాల్సిన చర్యలను వివరించారు.

ధర్మారం,సెప్టెంబర్23: వరి పంటలో తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని ఏవో బండ రాజు సూచించారు. మల్లాపూర్‌లో రైతులు సాగు చేసిన వరి పొలాలను బుధవారం పరిశీలించారు. తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఏఈఓ లు సతీశ్, శివ, రైతులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఓదెల, సెప్టెంబర్ 25: ఈ నెల 27న హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ కోరారు. సన్మాన సభ పోస్టర్లను ఓదెలలో బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు కందుల సదాశివ్, గట్టు సమ్మయ్య, కుమారస్వామి, శివారెడ్డి, లక్ష్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పర్శనాయక్ పాల్గొన్నారు.

జ్యోతినగర్, సెప్టెంబర్ 25: ఈ నెల 30న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ కోరారు. ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. నాయకులు బీ బుచ్చయ్య, డీ రాజేశం, ఆర్ రాయమల్లు, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్25: పెద్దపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నేతృత్వంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. కరీంనగర్, రామగుండం కార్పొరేషన్లలో కార్మికులకు అమలు చేస్తున్న రెండు పూటల పని విధానాన్ని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లో అమలు చేయాలని సీఐఈయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. కార్మికుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు బడుగు శ్రీనివాస్, బింకూరి సాగర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో మేలు

ముత్తారం, సెప్టెంబర్ 25: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మేలు కలుగుతుందని మండల ఉద్యానవన అధికారి జ్యోతి అన్నారు. ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌లో భాగంగా దర్యాపూర్‌లో గుజ్జుల రాజిరెడ్డి వ్యవసాయ భూమిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. జిల్లాలో 2వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. ఇక్కడ తిరుమల కంపెనీ ప్రతినిధి ప్రీతమ్, రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 30న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. మున్సిపల్ పరిధిలోని రైస్‌మిల్లుల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఓదెల, సెప్టెంబర్ 25: కొలనూర్, ఓదెల పీహెచ్‌సీలలో గ్రామ పంచాయతీల సిబ్బందికి బుధవారం వైద్య పరీక్షలు చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సపాయి మిత్రలకు వైద్యశాలల్లో ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్‌అలీ, డాక్టర్లు సంజనేష్, షాహబాజ్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులో అధికారుల తనిఖీలు

సుల్తానాబాద్ రూరల్, సెప్టెంబర్ 25: కనుకులలోని ఫర్టిలైజర్ షాపులో ఏవో డేవిడ్ రాజు బుధవారం తనిఖీలు చేశారు. షాపులోని ఎరువులు విత్తనాలను, తదితర క్రిమిసంహారణ మందులను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఏఈఓ రాజు ఉన్నారు.

ఏడీఏకు ఘన సన్మానం

మంథని, సెప్టెంబర్ 25: బదిలీపై వెళ్తున్న మంథని డివిజన్ ఏడీఏ మురళీని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది బుధవారం సన్మానించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఏడీఏ మురళీని సత్కరించారు. మంథని ఇన్‌చార్జి ఏవో చిందం శ్రీకాంత్‌ను కూడా సన్మానించారు. మంథని డివిజన్ ఏడీఏగా బాధ్యతలు చేపట్టిన ఆంజనికి అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఏడీఏ టెక్ కాంతారావు, పెద్దపల్లి సూపరిండెంట్ కరుణాకర్‌రెడ్డి, ఏవోలు మోహన్, శ్రీకాంత్, అనూష, ప్రమోద్, రామకృష్ణ, ఏఈవోలు సురేష్, సుధీర్, శివకుమార్, మురళీ, మధుకర్, నవీన్, మౌనిక, అనూష, అరవింద్, శ్వేత, ప్రత్యూష, హారిక, మనీషాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ ప్రతినిధులతో సీఎండీ భేటీ

గోదావరిఖని, సెప్టెంబర్ 25: అమెరికాలోని లాస్‌వెగాస్‌లో మైన్ ఎక్స్‌పో లో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సింగరేణి సీఎండీ ఎన్ బలరాంనాయక్ వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. మైనింగ్ ప్రదర్శనకు అధికారుల బృందంతో హాజరైన సీఎండీ, డిప్యూటీ సీఎం తాజా మైనింగ్ ఆవిష్కరణలు, సాంకేతికతలు, యంత్రాల ప్రదర్శనను తిలకించారు. పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్క్ అవకాశాల ప్రదర్శనను వీక్షించారు.

అక్టోర్ 7న లాభాల వాటా

గోదావరిఖని, సెప్టెంబర్ 25: సింగరేణి కార్మికులకు 2023-24కు ఆర్థిక సంబంధించి రూ. 796 కోట్ల లాభాల వాటాను అక్టోర్ 7న న చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణిలో దీపావళి పండుగకు ముందుగా చెల్లించే లాభాల బోనస్‌కు సంబంధించి కోల్ ఇండియాలో ఈ నెల 29న జాతీయ కార్మిక సంఘాలు చర్చించి నిర్ణయం తీసుకుంటాయని, అదేరోజు లాభాల బోనస్‌కు సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు వివరించారు.

కళోత్సవ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్25: మండల స్థాయి కళోత్సవ పోటీలను కమాన్‌పూర్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. వివిధ అంశాల్లో ఆయా పాఠశాలల విద్యార్థులు ఎస్ శృతి, ఏ తన్మయశ్రీ, టీ కరుణ, యూ కార్తీక్, వీ చరణ్, ఎండీ రుమానొద్దీన్, సహస్రవర్ధిని, రుతిక బృందం బహుమతులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవో మహేశ్ అభినందించారు.

జ్యోతినగర్, సెప్టెంబర్ 25: ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో రామగుండం ఎంఈవో చంద్రయ్య బుధవారం కళోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. పూనమ్, శ్రీసాయి, సహాని, రాహుల్, ప్రవల్లిక, గాయత్రి, శ్రీవిద్య లక్ష్మి, ప్రసన్న విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో గడ్డం జగదీశ్వర్, హెచ్ఎం రాంపల్లి శ్రీనివాస్, విశ్వభారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ బందారపు యాదగిరిగౌడ్, శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.

పాలకుర్తి, సెప్టెంబర్25: ఎంఈవో టీ విమల ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఎస్ఎస్ పాఠశాలలో బుధవారం మండలస్థాయి కళోత్సవాలు నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఎంఈవో తెలిపారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 25 : ఈ నెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇప్టా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ అశోక్ కోరారు. బుధవారం ఆర్జీ-2 ఏరియాలోని కార్మికులను కలిశారు. పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో మల్లయ్య, స్వరూప, వెంకటలక్ష్మి, కే. శారద, గుండు పద్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

28న ఒక్క రోజు ధర్మదీక్ష

సుల్తానాబాద్, సెప్టెంబర్ 25 : తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీ చేసిన వారిని తక్షణమే శిక్షించాలంటూ వెంకటేశ్వర స్వామి భక్త బృందం, హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 28న ఒక్క రోజు ధర్మదీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షకు భక్తులు, హిందువుల పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థులకు రూమ్ టూ రీడ్ క్యాలెండర్ల పంపిణీ

మంథని రూరల్, సెప్టెంబర్25: ఎక్లాస్‌పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రూమ్ టూ రీడ్ గ్రంథాలయ క్యాలెండర్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బోనాల రవీందర్, పెద్దపల్లి రూమ్ టూ రీడ్ జిల్లా కో -ఆర్డినేటర్ మధు, ఉపాధ్యాయురాళ్లు శశికళ, అరుణాదేవి పాల్గొన్నారు.

పీఆర్సీ అమలు చేయండి

- 'ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు'లను రెగ్యులర్ చేయాలి
- టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ విజ్ఞప్తి

వేములవాడ, సెప్టెంబర్ 25: దేవాదాయశాఖ ఉద్యోగులకు ఇప్పటికే నాలుగు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం మూడింటిని ఈ పండుగలోగా విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 261 జీవోను సవరించి ఉద్యోగులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి న్యాయం చేయాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హోటల్ ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. దేవాదాయ శాఖలో 1975 నాటి క్యాడర్ స్ట్రెంత్‌నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఐదేండ్లకోసారి క్యాడర్ స్ట్రెంత్‌ను రివైజ్ చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. 317 జీవో తీసుకొచ్చి జోనల్ వ్యవస్థలో బదిలీచేసి ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలపై త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు.

రైతులకు కంగన క్షమాపణ
రైతు చట్టాలపై వ్యాఖ్యలు వెనక్కి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: తన దురుసు వ్యాఖ్యలతో నోరు పారేసుకున్న నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ రైతులకు క్షమాపణ చెప్పారు. 2021లో కేంద్రం రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలంటూ ఆమె ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వివాదాస్పద రైతు చట్టాలపై తాను చేసిన వ్యాఖ్యలు చాలామందిని అసంతృప్తి, బాధకు గురి చేశాయని, దీనికి తనను క్షమించాలని ఆమె కోరారు. 'కొద్ది రోజుల క్రితం రైతు చట్టాలపై మీడియా నన్ను కొన్ని ప్రశ్నలు వేసింది. గతంలో రద్దు చేసిన మూడు రైతు చట్టాలను తిరిగి తేవాలని నేను ప్రధాని మోదీని కోరుతానని చెప్పా. అయితే నేను చేసిన ఈ ప్రకటన చాలామందిని బాధించింది. నా ప్రకటన వెనక్కి తీసుకుంటూ క్షమాపణలు చెబుతున్నా. నేనొక బీజేపీ కార్యకర్తను. నేను చేసే ప్రకటనలు పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించేవిగా ఉండాలి తప్ప, వ్యక్తిగతంగా ఉండకూడదు' అని ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కాగా, కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని, వాటికి పార్టీతో సంబంధం లేదని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అంతకుముందు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రైవేటు భవనానికి సర్కారీ సోకులు!

- శంషాబాద్ డబ్ల్యూటీసీ భవనంలో ఏఐ ఫెసిలిటీ సెంటర్
- అసంపూర్తి నిర్మాణంలో తాత్కాలిక కేంద్రం
- ట్రైసిటీల్లో అందుబాటులో సర్కారీ భవనాలు
- కపిల్ గ్రూపుతో ఐటీశాఖ ఒప్పందంపై ఆరోపణలు

ఫోర్త్ సిటీ.. 'ఫ్యూచర్' ట్రేడింగ్!

ప్రత్యేక కథనం - 8

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి
91827 77711

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్.. ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఏఐ సిటీ నిర్మాణ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేస్తున్న సెంటర్. అంటే తాత్కాలిక కేంద్రమన్న మాట. ప్రభుత్వ పరంగా టీ-హబ్, టీ-వర్క్స్, ట్రిపుల్ ఐటీ.. ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల చదరపు అడుగుల్లో విశాలమైన , అద్భుతమైన భవనాలు అందుబాటులో ఉండగా అసంపూర్తి అద్దె భవనంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పుడు పూర్తవుతుందో తెలియని ఈ భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్‌ను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీకి రానున్న రోజుల్లో ఎంతో ప్రాధాన్యం ఉండనుందని కేసీఆర్ ప్రభుత్వం ఆదిలోనే గుర్తించింది. అందుకే హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024 నిర్వహించేందుకు గతంలోనే చొరవ తీసుకుంది. కొన్నిరోజుల కిందట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏఐ ప్రాధాన్యత దృష్ట్యా 'ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024'ను నిర్వహించింది. ఈ క్రమంలోనే ఏఐ సిటీని ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, సిటీ నిర్మాణం పూర్తయ్యే వరకు కార్యకలాపాలు, పురోగతి, ఇతరత్రా వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు ఒక కేంద్రం కావాలి. అదే ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్. దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సమ్మిట్ వేదికగానే రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. కాకపోతే ఆ కేంద్రాన్ని శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రం (వరల్డ్ ట్రేడ్ సెంటర్)లోని రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇదే అందరినీ విస్మయానికి గురి చేసింది.

ఇంతకీ ఏమిటీ డబ్ల్యూటీసీ?

దేశంలోనే అతిపెద్ద వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామంటూ జూన్ 2022 నగరానికి చెందిన కపిల్ గ్రూపు ఆర్భాటంగా ప్రకటించింది. శంషాబాద్ విమానాశ్రయం తూర్పు ముఖం దగ్గర శ్రీశైలం హైవేను అనుకొని 50-60 ఎకరాల్లో 12 అంతస్తులతో కూడిన భవనాన్ని నిర్మిస్తామని చెప్పింది. ఇందుకోసం సుమారు రూ.4 వేల కోట్లను పెట్టుబడిగా పెడుతున్నట్టు ప్రకటించింది. కారణాలు ఏవైనా ఆ ప్రాజెక్టు ఇప్పటివరకు పూర్తి కాలేదు. కేవలం గ్రౌండ్ ఫ్లోర్ సహా మూడు అంతస్తులతో కూడిన రెండు టవర్ల నిర్మాణం మాత్రమే ఇప్పటికీ పురోగతిలో ఉంది. అంటే మూడేండ్ల కిందట మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రస్తుతం వేగంగా పనులు కొనసాగించినా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు మరో ఏడాది పట్టే అవకాశం ఉంది. ఇలాంటి అసంపూర్తి భవనాల్లో ఏఐ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

ఒప్పందంలోని షరతులేమిటో?

శంషాబాద్ విమానాశ్రయం తూర్పు వైపు నిర్మిస్తున్న డబ్ల్యూటీసీ శంషాబాద్ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తవుతుందని కంపెనీ చెప్తున్నది. అలాంటప్పుడు ఏడాది తర్వాత పూర్తయ్యే భవనంలో ఏఐ సిటీ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. ఆ మేరకు ఒప్పందం కూడా పూర్తయినట్టు తెలుస్తున్నది. అయితే, ఆ ఒప్పందంలో ఏముందనేది మాత్రం బయటికి రావడం లేదు. ఏడాదికి గాని పూర్తికాని భవనంలో తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేయాలనుకోవడం ఒక ఎత్తయితే, ఈ ఏడాది కాలంలో ప్రభుత్